


## జెకె నగర్ సమస్యలు తీరుస్తా ..ఎమ్మెల్యే

# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం 03 సెప్టెంబర్ 2025 పేజీలు : 12




## ఘనంగా పోలీసుల గణపతి పూజ

## పంట నష్టాలపై తక్షణ నివేదిక సిద్ధం చేసి,

# రైతులకు సహాయం అందించాలి

### కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి



**మంచిర్యాల ,2,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

పంట నష్టాలపై తక్షణ నివేదిక సిద్ధం చేసి, రైతులకు సహాయం అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. పరిహారం విషయంలో ఎటువంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన సహాయం అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు.మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం అన్నారం గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాల వలన పంట పొలాలు దెబ్బతిన్న రైతులను కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి ,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లు మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించి ,పరామర్శించారు. భారీగా పడుతున్న వర్షానికి సైతం లెక్కచేయకుండా, వర్షంలో...మిగతా 2లో



## పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందిస్తాం....

రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

వార్త 2లో

## గణేష్ మండపంలో మంత్రి వివేక్ ప్రత్యేక పూజలు

**జైపూర్: సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి)**

మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం లో స్థానిక ఎమ్మెల్యే మంత్రి వివేక్ పర్యటించారు. అదే క్రమంగా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జైపూర్ మండలం ఇందారం వాల్మీకి యూత్ గణేష్ మండలిలో మంగళవారం ఆయన విఘ్నేషునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక మండల పార్టీ అధ్యక్షులు ఎండి ఫయాజుద్దీన్ అన్నదాన వితరణను చేపట్టగా... మంత్రి వివేక్ తో పాటు ఆయనకు కమిటి నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. అనంతరం అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆ విగ్నేశ్వరుడు నియోజకవర్గ ప్రజలందరికీ సుఖ సంతోషాలు, శాంతి సౌభాగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించినట్లు మంత్రి వివేక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మధ్యప్రదేశ్ పిడబ్లుడి మంత్రినీ కలసిన ఎంపీ జి నగేష్

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 2, (ప్రజా జ్యోతి)**

మన ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ మంగళ వారం భోపాల్ లో మధ్యప్రదేశ్ ప్రభుత్వ ప్రజాపనుల (పిడబ్లు డి) శాఖ మంత్రి రాకేష్ సింగ్ నీ వారి నివసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.



# పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందిస్తాం....

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద



మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి:

ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలో పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండలం సుందర శాల గ్రామంలో కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వలన నష్టపోయిన పంట పొలాలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదల కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా గత 5 సంవత్సరాల నుండి రైతులు పంట నష్టపోతున్నారని, గత సంవత్సరం కూడా పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించడం జరిగిందని తెలిపారు. చెన్నూరు ప్రాంతంలో ప్రాజెక్టు లేని సమయంలో కూడా రైతులు సాధారణం కంటే 70 శాతం అధికంగా పంట దిగుబడి సాధించారని, ఇలాంటి సందర్భంలో ఈ సంవత్సరం పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేసే విధంగా నష్టపరిహారం అందిస్తామని తెలిపారు. సుమారు 200 ఎకరాల మేర పంట నష్టం జరిగినట్లు రైతులు రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకురాగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో స్పష్టమైన నివేదికలు రూపొందించి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిహారం మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. దుగ్నేపల్లి గ్రామపంచాయతీలోని పెద్దగూడెం, నారాయణపూర్ గ్రామాలలో పర్యటించి ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాలు, సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను మారుమూల గ్రామాల వరకు అమలు చేస్తుందని తెలిపారు. గ్రామంలో నీటి అవసరాలను తీర్చేందుకు బోర్ వెల్లు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచి ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించడం జరుగుతుందని, వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కోటపల్లి మండలం అన్నారం గ్రామంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యవసర సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలతో పాటు ప్రజా రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు చెన్నూర్ పట్టణంలోని శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో కొలువుదీరిన గణనాథుడికి రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీసుల గణపతి పూజ





ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 2 , (ప్రజా జ్యోతి)

జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించబడిన గణ నాథునికి జిల్లా అధికారులు ప్రత్యేక పూ జలు నిర్వహించారు. ఈ గణపతి పూజా కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమం అనంతరం జరిగిన మహా అన్నదాన ప్రసాద కార్య క్రమంలో కూడా అధి కారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, సెకండ్ బెటాలియన్ కమాండెంట్ నీతిక పంత్, డి ఎఫ్ ఓ ప్రశాంత్ బాజీరావు పాటిల్, ఉట్నూర్ ఎ ఎ స్పీ కాజల్ సింగ్, ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ లో ప్రతిష్ఠించిన గణప తి విగ్రహానికి ప్రత్యేక పూజ చేశారు. స్వయంగా సిబ్బందికి వడ్డించి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో జిల్లా పోలీసు సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# పంట నష్టాలపై తక్షణ నివేదిక సిద్ధం చేసి, రైతులకు సహాయం అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

తడుస్తూ పొలాల్లోకి వెళ్లి పంట నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి రైతుల సమస్యలను శ్రద్ధగా విని వారి బాధను పంచుకున్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి నష్టపోయిన ప్రతి ఎకరా పంటను పరిశీలించారు. రైతుల జీవనోపాధి కాపాడేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. రైతు బంధు, రైతు భీమా వంటి పథకాలు కష్టకాలంలో అండగా ఉంటాయని గుర్తుచేశారు.ప్రభుత్వం రైతుల పక్షాన ఎప్పటికీ నిలుస్తుందని మంత్రి పునరుద్ఘాటించారు. అన్నారం రైతుల పంట నష్టంపై తక్షణ చర్యలు తీసుకుంటానని మంత్రి వివేక్ వెంకటస్వామి రైతులకు భరోసా ఇచ్చారు.



# ఎస్టీపీపి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బానోత్ తిరుమల్ ఎన్నిక

జైపూర్: సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి)

ఎస్టిపిపి ఏరియా గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బానోత్ తిరుమల్ ఎన్నిక అయ్యారు.మంగళవారం సింగరేణి కాలరీస్ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎస్టిపిపిలో నూతన గిరిజన ఉద్యోగుల బ్రాంచ్ కమిటీని ఎన్నుకున్నారు. సాయంత్ర సమయంలో సింగరేణి అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంట్రల్ ప్రెసిడెంట్ డి. పంతులా ఆధ్వర్యంలో ఈ కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు.ఎన్నికైన నూతన కమిటీ ని ఎస్టిపిపి ఈడి శ్రీ సిహెచ్ చిరంజీవి ని కలిసి ఎన్నికైన బ్రాంచ్ కమిటీ సభ్యుల నియామకపు పత్రాన్ని అందజేశారు.గతంలో ఎస్టిపిపి మెయిన్ గేటు ముందు సింగరేణి స్థలంలో డా,, బి. ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయవలసిందిగా వినతి పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా ఎస్సి, ఎస్టి మరియు బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘాలు తొందరగా డా,, బి. ఆర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు ప్రక్రియ చేపట్టవలసిందిగా కోరారు.ఎస్టిపిపి ఏరియా బ్రాంచ్ ఎస్టి లైజన్ ఆఫీసర్ గా డి. దేవేందర్ సింగ్ ఈఈ(ఈ %ఎ% ఎం) ని, గౌరవ అధ్యక్షులుగా డి కిరణ్ బాబు డీజీఎం (పర్సనల్)ని, అధ్యక్షులుగా బానోత్ తిరుమల్, ఎం టి సిస్టమ్స్ ని, జనరల్ సెక్రెటరిగా అజ్మీర మోహన్, కెమిస్ట్ ని, ఉపాధ్యక్షులుగా కే శ్రీనివాస్, సూపర్ వైజర్ (సివిల్) ని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్టిపిపి ఎస్సి లైజన్ ఆఫీసర్ కే వెంకటయ్య, ఎస్సి చీఫ్ అడ్వైజర్ జనగామ శ్రీనివాస్, ఎస్సి వైస్ ప్రెసిడెంట్ పులి సురేష్, సభ్యులు , ఎస్టిపిపి బిసి ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కే వి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

-రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన బీఆర్ఎస్ నాయకులు

-నిరసన తెలిపితే అరెస్టు చేస్తారా?

-మా హక్కును కాలరాయడానికి పోలీసులు ఎవరు?

-బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్





బోథ్, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి)

కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాలను ఎండగడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాలతో బోథ్ మండల కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా తుల శ్రీనివాస్ మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తరుణంలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గు చేటని అన్నారు. పోలీసు మిత్రులారా మీ డ్యూటీ మీరు సక్రమంగా చేయాలని సూచించారు. ముఖ్యంగా రాజకీయ నాయకుల ఒత్తిడికి తలోగ్గి మా హక్కులను కాలరాస్తే ఖబడ్దార్ అని పేర్కొన్నారు. అలాగే రానున్నది బి ఆర్ ఎస్ ప్రభుత్వం అని, పింక్ బుక్ లో మీ పేర్లు ఎక్కితే బాగుండదు అని హి తవు పలికారు. అద్భుతమైన కాళేశ్వరం లక్షల ఎకరాలకు నీరు అందిస్తే దాన్ని కడుపు మంటగా ఎత్తుకొని కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు దుష్ప్రచారాలకు వత్తాసు పలకకండి రైతులకు న్యాయం జరిగేలా సహకరించండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్ల తుది జాబితా విడుదల




బోథ్, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి)

బోథ్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎల్ రమేష్ మంగళవారం పోలింగ్ స్టేషన్ల తుది జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల30 తేదీలోపు ఆల్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేసి అభ్యంతరాలను స్వీకరించిన అనంతరం తుది జాబితాను ప్రకటించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో అతుల్ కుమార్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల మరమ్మత్తులకు నిదులు

బీఈడీ కళాశాలలో బోధన బోధ నేతర సిబ్బందిని సబ్ కమిటీల్లో చేర్చాలి

సిఎం తో మంత్రి సీతక్క

ఎం ఎల్ ఎ లతో బొజ్జు పటేల్

ఖానాపూర్ సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి )

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నియోజకవర్గంలోని పలు రోడ్లు కోతకు గురయ్యాయని వాటితో పాటు పలువురు రైతుల పంటలు నీట మునిగాయని పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం త్వరలో చెల్లించేలా ప్రత్యేక చొరవ చూపాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సీఎం రేవంత్ రెడ్డి ని కోరామని హైదరాబాదులో సీఎం క్యాంప్ కార్యాలయంలో మంత్రి సీతక్క భద్రాచలం ఎమ్మెల్యేతో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కలిశారు. ఉట్నూర్, భద్రాచలంలోని బిఈడి కళాశాలలో బోధన బోధనేతర సిబ్బందిని సబ్ కమిటీలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరారనీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. బీఈడీ కళాశాల బోధన బోధనేతర సిబ్బందినీ సబ్ కమిటీలో చేర్చడంతో పాటు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతుల సాగు చేస్తున్న పంటలు నీటిమట్టమయ్యాయని వెంటనే రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గానికి ప్రత్యేక ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గంలో పలుచోట్ల రోడ్లు కోతకు గురయ్యాయని దాంతో ప్రజలు వేరే గ్రామాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు, త్వరగా రైతులకు నష్టపరిహారం మరియు రోడ్డు మరమ్మత్తులకు నిధులు కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యేలతో సీఎం మాట్లాడుతూ త్వరలోనే మీ సమస్యలు పరిష్కారం అయ్యేలా



రైతులకు నష్టపరిహారం తో పాటు రోడ్ల మరమ్మత్తులకు కావలసిన నిధులు కేటాయిస్తారని హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే తెలిపారు. రేవంత్ రెడ్డి ఇలా సానుకూలంగా స్పందించడం హర్షనీయం అని ఎం ఎల్ ఎ హర్షం వ్యక్తం చేసారు

# జెకె నగర్ సమస్యలు తీరుస్తా ఎమ్మెల్యే బొజ్జు పటేల్

జెకె నగర్ గణేష్ మండలి లో ప్రత్యేక పూజలు

ఖానాపూర్ సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి )

ఖానాపూర్ పట్నంలోని జెకే నగర్లో గల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బొజ్జపటేల్ హామీ ఇచ్చారు మంగళవారం ఖానాపూర్ మండలంలోని వరద ప్రాంతాల్లో పర్యటించిన సందర్భంగా రాత్రి జేకే నగర్ కాలనీని సందర్శించారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ జిల్లా పరిషత్ కోప్షన్ మెంబర్ యూసఫ్ ఖాన్ జెకె నగర్ పరిస్థితులను ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు వివరించారు వర్షాకాలంలో వరదలు తో పాటు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేనందున



ఇబ్బందులు పడుతున్నామన్నారు దీనికి స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే ప్రణాళిక రూపొందించి జెకె నగర్ లో డ్రైనేజీ వ్యవస్థ తో పాటు వరద నీరు రాకుండా చర్యలు తీసుకోవడానికి అధికారులకు ఆదేశిస్తామన్నారు

గణేష్ నిమజ్జనోత్సవాన్ని శాంతియుతంగా జరుపుకోవాలి

అనంతరం జెకే నగర్ గణేష్ మండలాలను సందర్శించి కాంగ్రెస్ పార్టీ నాయకులు శెట్టి శామ్మోహన్రావు జన్మదిన కార్యక్రమం లో పాల్గొన్నారు ఉత్సవాలను శాంతంగా జరుపుకోవాలని మండలి అధ్యక్ష కార్యదర్శులతో పాటు ప్రజలకు పిలుపునిచ్చారు శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమాలు జరుపుకొని విగ్నేశ్వరుని ఆశీర్వాదం పట్టణం సుఖశాంతులతో మెలగాలన్న సందేశాన్ని మ%శీ%డలిలా సభ్యులు నాతో పాటు ప్రజలు కోరుకోవాలని అన్నారు

# దేశ సేవకు పల్లె యువతి

-ఆర్మీకి యువతి సెలెక్ట్

-ఉద్యోగం సాధించిన సరస్వతి అందరికీ స్ఫూర్తి

-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్

బోథ్, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి)

బోథ్ మండలంలోని రాంనగర్ గ్రామానికి చెందిన బనియా సరస్వతి బి ఎస్ ఎఫ్ కు ఎంపికైనందుకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతిని స్ఫూర్తిగా తీసుకుని యువతి, యువకులు ముందుకు వెళ్లాలని బిఎస్ఎఫ్ లో ఉద్యోగం సాధించడం గొప్ప విషయం అని కొనియాడా రు. నియోజకర్గంలో అందరికీ స్ఫూర్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# లంబాడీ లను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని.... మళ్లీ ఉద్యమానికి సిద్ధమవు తున్న ఆదివాసి గిరిజనులు

## సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చిన పిదప వారికి ఎస్టీ దృవ పత్రా లు ఇవ్వవద్దని డిమాండ్

## 6 న మత్తడి గూడలో ఆదివా సి గిరిజనుల ప్రత్యేక సమావే శం

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 2, (ప్రజా జ్యోతి)**

ఆదివాసి గిరిజనులు మరోసారి ఆందోళనకు సిద్ధమవుతున్నారు. లంబాడీ లను ఎస్టీ జాబితా నుంచి తొల గించాలని గతంలో పెద్ద ఎత్తు న ఉద్యమం లేకుండా గిరిజను లు మరోసారి అదే నినాదంతో ఉద్యమానికి సిద్ధమవుతున్నా రు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లంబాడీలను అక్రమంగా దిష్టి జాబితాలో చేర్చాలని వారి వల్ల అసలైన ఆదివాసి గిరిజనులకు ప్రభుత్వ ఫలాలు ఏమాత్రం దక్కడం లేదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లంబాడీలను ఎస్టీలుగా పరిగణించడం వల్ల ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చి ఈ ప్రాంతంలో తిష్ట వేసి అక్రమంగా ఎస్టీ ధ్రువపత్రాలు పొందుతున్నారని దానివల్ల నిజమైన గిరిజనులకు తీరని అన్యాయం జరుగుతుందని పేర్కొన్న మేల్కొన్న ఆదివాసి గిరిజనులు అప్పట్లో పెద్ద ఎత్తు న ఉద్యమం చేయడంతో పా టు సుప్రీంకోర్టులో పిటిషన్ సైతం దాఖలు చేశారు. సుప్రీం కోర్టు తీర్పు కోసం ఎదురు చూ స్తున్న తరుణంలో విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. సుప్రీంకోర్టు లో లంబాడి, బంజారా, సుగాలీ, తెగవారు ఎస్ టి జాబితాలో చోటు దక్కించుకొని అక్రమంగా రాజకీయ, ఉద్యోగాలు, ఎస్ టి రిజర్వేషన్లులు పొందుతున్నా రని ఆదివాసి గిరిజనుల ఆరో పణ. సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చిన మేరకు రాష్ట్రంలో లంబాడీలకు ఎస్టీ ధ్రువ పత్రా లు జారీ నిలిపివేయాలని ఆది వాసి గిరిజనులు డిమాండ్ చే స్తున్నారు. రాబోయే ఎన్నికల్లో రా జకీయ %ఐ% ప్రభుత్వ ఉద్యో గాలు, రిజర్వేషన్ లు ఆపాలని గతంలో తెల్లం వెంకట్రావు ఎ మ్మెల్యే సుప్రీం కోర్టులో కేసువే యగా సుప్రీంకోర్టు నుంచి తె లంగాణ రాష్ట్ర, ప్రభుత్వానికి నోటీసులు జారీ చేశారు. ఈ వి షయంపై ముందస్తు ప్రణాళి కలు ఏర్పాటు చేసేందుకు ఈ నెల 6 (శనివారం)న ఉట్నూర్ మండలం మత్తడి గూడ గ్రా మంలో జిల్లా రాయి సెంటర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావే శం నిర్వహించనున్నారు.తెలం గాణ రాష్ట్ర స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావే శానికి ఉమ్మడి జిల్లాలోని ప్రతి గ్రామం నుంచి పటేల్లు, దేవరి లు, ఉమ్మడి జిల్లా రాయి సెంట ర్ సార్ మేడి లు, ఆదివాసి 9 తెగల గిరిజనులు,నాయకులు, ఆదివాసి మేధావులు, విద్యా ర్థులు, ఆదివాసి సంఘనాయ కులు, ఆదివాసి ఉద్యోగ సం ఘాలు, ఆదివాసి ఉన్నత స్థా యి అధికారులు, ఆదివాసి ప్ర జా ప్రతినిధులు, ఎంపీలు, ఎ మ్మెల్యేలు, తెలంగాణ స్టేట్ కా ర్పొరేషన్ చైర్మన్ లు, మాజీ జ డ్పీచైర్మన్ లు, మాజీ గ్రంథాల య చైర్మన్ లు తాజామాజీలు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీ టీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు నాయకులు అందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు.

# బి ఆర్ ఎస్ నాయకులపై కేసు నమోదు




**బోథ్, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి)**

సోనాల మండల కేంద్రంలో మంగళవారం ముందస్తు అనుమతి లేకుండా బిఆర్ఎస్ నాయకులు ధర్నా రాస్తారోకో నిర్వహించి సీఎం దిష్టిబొమ్మను దహనం చేసినట్లు బోథ్ సీఐ ఏ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ఎటువంటి అనుమతి లేకుండా బిఆర్ఎస్ నాయకులు ధర్నా రాస్తారోకో నిర్వహించారని తెలిపారు. ఇటువంటి చర్యల వల్ల శాంతిభద్రతకు విఘాతం ఏర్పడినట్లు తెలిపారు. పోలీసుల నుండి ఎటువంటి అనుమతి తీసుకోలేదని పేర్కొన్నారు. ముఖ్యంగా రవాణా సౌకర్యానికి అంతరాయం కల్పించిన కారణంగా పలువురుని అదుపులోకి తీసుకొని ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

# సిరికొండలో ఘనంగా వై యస్ ఆర్ వర్ధంతి

**సిరికొండ, సెప్టెంబర్ 2,( ప్రజా జ్యోతి)**

సిరికొండ మండల కేంద్రములో మంగళవారం వైస్సార్ వర్ధంతి ని ఘణంగా జరుపు కున్నారు. వై యస్ ఆర్ అమర్ హే అం టూ నినాదాలు చేస్తూ దివం గత రైతు బాంధవుడు, మహా నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ము ఖ్య మంత్రి డా"వై ఎస్. రాజశే ఖర్ రెడ్డి వర్ధంతి



ఘనంగా జరు పు కున్నారు. వైఎస్ చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు.ఈ కా ర్యక్రమంలో మైనార్టీ చైర్మన్ ఏం డి. రంజాన్, గుడి హత్నూర్ మండల అధ్యక్షులు కరుణాక ర్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు నవీన్, ఆత్మ డైరెక్టర్ జిం క మల్లేష్, సీనియర్ నాయకు లు షేక్ ఇమామ్, కంచం లక్ష్మ ణ్, ఏం డి రషీద్, జెల్ల సతీష్, ప్రవీణ్, పరమేశ్వర్, లక్ష్మన్న, హైదర్, నాయకులు, కార్యకర్త లు, తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ల నిర్ణయం పై కాంగ్రెస్ శ్రేణుల హర్షం

**కడెం సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి)**

స్థానిక సంస్థల్లో వెనుకబడిన కులాలకు 42 శాతం రిజర్వేష న్ లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకున్న చారిత్రా త్మక మైన నిర్ణయాలను హర్షి స్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాం గ్రెస్ పార్టీ ఇన్చార్జి మంత్రి జూ పల్లి కృష్ణారావు, ఖానాపూర్ శాసనసభ సభ్యులు వెడ్మ బొ జ్జు పటేల్ చిత్రపటాలకు కాం గ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలా భిషేకం చేశారు. ఈ సందర్భం గా హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు సతీష్ రెడ్డి మా ట్లాడుతూ ప్రభుత్వానికి కృత జ్ఞతలు తెలిపి యావత్ బీసీ స మాజం కాంగ్రెస్ పార్టీకి రుణప డి ఉంటుందని, దేశంలోనే ఏ ముఖ్యమంత్రి తీసుకోని నిర్ణ యం రేవంత్ రెడ్డి తీసుకోవడం శుభ పరిణామం అని అన్నా రు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్ నిర్మల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షు లు, తరి శంకర్, యూత్ కాం గ్రెస్ మండల అధ్యక్షులు శ్రీని వాస్, యాదవ్ జిల్లా యూత్ కార్యదర్శి మల్లేష్ , ఖానాపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడార్ల నర్సయ్య యాదవ్, మాజీ సర్పంచులు బొడ్డు గం గన్న, లక్ష్మణ్, కడం టౌన్ మైనా ర్టీ అధ్యక్షులు బబ్లు, ఏఎంసీ డైరెక్టర్ యాదగిరి, ఆత్మ డైరెక్ట ర్ శేఖర్, సీనియర్ నాయకులు ధర్మయ్య, రాజన్న, ప్రతాప్, ర ఫీక్, నారాయణ, మల్లయ్య, బ్రహ్మచారి, సత్యం చారి, సౌధా ని రాజన్న, గంగన్న, రమేష్, పాలకుర్తి కృష్ణ, శేఖర్, సత్యం, చింతల రాజన్న గంగాధర్, జ డ రాజేశ్వర్ తదితరులు పాల్గొ న్నారు.



# కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కా ర్యాలయం లో ఘనంగా వైఎస్ ఆర్ వర్ధంతి

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 2, (ప్రజా జ్యోతి)**

వైఎస్ఆర్ సేవలు ప్రజల గుం డెల్లో చిరస్థాయిగా నిలిచి పో తాయని కాంగ్రెస్ పట్టణ అధ్య క్షుడు గుడిపల్లె నగేష్ అన్నా రు. మంగళవారం మాజీ ము ఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజ శేఖర రెడ్డి వర్ధంతిని పురస్కరిం చుకుని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం లో వై ఎ స్ ఆర్ వర్ధంతిని ఘనంగా ని ర్వహించారు. పెద్ద ఎత్తున హా జరైన పార్టీ శ్రేణులు వైఎస్ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.



ఆ యన సేవలను స్మరించుకున్నా రు. వైఎస్ఆర్ ప్రజల కోసం చే సిన త్యాగాలు, సంక్షేమ కార్యక్ర మాలు ఇప్పటికీ ప్రజల జీవితా ల్లో అనుసంధానమై ఉన్నాయ ని ఆయన పేర్కొన్నారు. వై ఎ స్ ఆర్ పాలన సామాన్యుడికి ఒక ఆశగా నిలిచిందన్నారు. ఆ రోగ్యశ్రీ నుంచి ఫీజు రీయింబ ర్స్‌మెంట్ వరకు ఎన్నో పథకా ల ద్వారా లక్షలాది మందికి ల బ్ధి చే కూర్చారన్నారు. ఆదిలా బాద్ లో రిమ్స్, మత్తడి వాగు లాంటి ప్రాజెక్టులు ఆయన పు ణ్యమే అన్నారు. వైఎస్ఆర్ ఆ శయాలే తమకు మార్గదర్శక మని వారి ఆశయాలకు అను గుణంగా నడుచు కుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దిగంబర్ రావు పాటిల్, గిమ్మ సంతోష్, సుధాకర్ గౌడ్,రఫీక్, రాంరెడ్డి, అజయ్, సాహెబ్ రా వు, లింగన్న, ఖయ్యూం తది తరులు పా ల్గొన్నారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు- కాంగ్రెస్ సంబరాలు



జన్నారం,సెప్టెంబర్2(ప్రజాజ్యోతి)

స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ల పరిమితి నిబంధనలు ఎత్తివేస్తూ అసెంబ్లీలో చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసినందుకుగాను జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీఖాన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున టపాసులు పేల్చి మిఠాయిలు పంచిపెట్టి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిందని అన్నారు. బి. ఆర్. ఎస్,బీజేపీ పార్టీ లు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయులు, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్,మచ్చ శంకరయ్య,కరుణాకర్,ముత్యం సతీష్,నందు నాయక్,ఇందయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఓటు చోరీ సభలు పెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ అనుచిత వాఖ్యలు చేస్తున్నారు

**జోనల్ బిజెపి అధ్యక్షులు అమిరిశెట్టి రాజ్ కుమార్**

మంచిర్యాల ,2,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):

కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ బీహార్ లో ఎన్నికలలో భాగంగా ఓటు చోరీ సభలు పెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తల్లి పైన అనుచిత వాఖ్యలు చేసి ఒక ప్రధానమంత్రిని కించపరిచే విధంగా మాట్లాడడం సిగ్గుచేటని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ గర్మిళ్ళ జోనల్ బిజెపి అధ్యక్షులు అమిరిశెట్టి రాజ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తల్లి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ గర్మిళ్ళ జోనల్ అధ్యక్షులు అమిరిశెట్టి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను మంగళవారం దహనం చేశారు . మూడుసార్లు దేశ ప్రజలు నిన్ను తిరస్కరించిన నీకు సిగ్గు రావడం లేదని అన్నారు. ప్రపంచ దేశాలు భారత ప్రధాని అయిన నరేంద్ర మోడీ ని కీర్తిస్తుంటే జీర్ణించుకోలేక భవిష్యత్తులో దేశ ప్రజలు నీకు తగిన గుణపాఠం చెబుతారని , ఇకనైనా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తల్లి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు .ఈ కార్యక్ర మం సందర్భంగా పోలీసులతో కొంత సేపు స్వల్ప వాగ్వివాదం జరిగింది ఈ కార్యక్రమంలో నస్పూర్ జోన్ అధ్యక్షులు కర్రె చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి మేరడి కొండ శ్రీనివాస్, బింగి సత్యనారాయణ, మద్ది సుమన్, పచ్చ వెంకటేశ్వర్లు, చిరంజీవి, రాజబాబు, కుమార స్వామి, నరేందర్, సతీష్ సత్యనారాయణ, విష్ణు, సాయి తదితరులు పాల్గొన్నారు



# వైయస్సార్ సేవలు చిరస్మరణీయం


## వైఎస్ ఆర్ వీరాభిమాని బెజ్జం కి అనిల్ కుమార్

## ఇడుపులపాయలో ఘణంగా నివాళి

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 2, (ప్రజా జ్యోతి)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ము ఖ్యమంత్రి దివంగత డాక్టర్ వై యస్ రాజశేఖర్ రెడ్డి అందించి న సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ







నాయకుడు బె జ్జంకి అనిల్ కుమార్ అన్నారు. వైయస్సార్ 16వ వర్ధంతి పుర స్కరించుకొని మంగళవారం క డప జిల్లాలోని ఇడుపుల పా యలోని వైయస్సార్ సమాధి వద్ద కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల, మాజీ ఎమ్మెల్యే వై య స్ విజయమ్మలతో కలిసి నివా ళులర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రా ష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయలేని సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేసిన వై యస్సార్ ప్రజల గుండెల్లో చెర గని ముద్ర వేశారన్నారు. రైతు లకు ఉచిత విద్యుత్తును అం దించడంతోపాటు, జలయజ్ఞం ద్వారా అనేక ప్రాజెక్టులను ని ర్మించిన ఘనత ఆయనకే సొం త మన్నారు. ఆరోగ్యశ్రీ పథకం తో ఎంతోమంది పేద ప్రజల ప్రా ణాలను కాపాడిన దేవుడని కొనియాడారు. అదిలాబాద్ జి ల్లా విషయానికొస్తే రిమ్స్ ఆస్ప త్రి, మత్తడి వాగు ప్రాజెక్టు, వై యస్సార్ పుణ్యమేనని తెలి పారు. చివరి తుది శ్వాస వర కు పేదల కోసమే పనిచేసిన అ పర భగీరథుడు



డాక్టర్ వైయ స్సార్ అని కొనియాడారు.

# మహాగణపతి వద్ద హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గోపూజ.

జన్నారం మండల ఆర్యవైశ్య సంఘము మరియు వర్తక సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మహాగణపతి వద్ద మండల హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రోజున గోపూజ కార్యక్రమం నిర్వహించారు. వేద పండితులు గుండి సత్తయ్య శర్మ గోమాత కి ప్రత్యేక పూజలు నిర్వహించగా,మహిళలు గోమాత సేవలో పాల్గొన్నారు. గోమాత కు పూజ చేస్తే ముక్కోటి దేవతలకు పూజ చేసినంత పుణ్యం వస్తుందని,గోమాతను పూజించడం మన హిందూ ధర్మం అని, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జక్కు భూమేష్,వర్తక సంఘం అధ్యక్షుడు వొజ్జల వామన్,హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అత్తె రఘు,ప్రధాన కార్యదర్శి ఓడిపెల్లి రాజేష్,హిందూ వాహిని జిల్లా సహ సంయోజక్ దండవేని శ్రీధర్,మధుసూదన్ రావు,కొంతం శంకరయ్య,గోలి చందు, రమేష్ గౌడ్,అప్పాల జలపతి,గొల్లపెల్లి దేవేందర్,చెరుకు ప్రణయ్,శ్రీరాముల గంగాధర్,ఎంబడి సత్యం,కొండగొర్ల శ్రీనివాస్,నరేష్, పవన్,మనీష్,కృష్ణ,కమిటీ సభ్యులు మరియు మహిళలు పాల్గొన్నారు



# డిప్యూటీ సూపరిండెంట్ ఘనపురం ప్రసాదరావుకు ఉద్యోగ పదవి విరమణ సన్మానం

మంచిర్యాల ,2,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):

శ్రీరాంపూర్ ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయం లో ఈ అండ్ ఎం డిపార్టుమెంటు లో పనిచేస్తున్న డిప్యూటీ సూపరిండెంట్ ఘనపురం ప్రసాదరావు ఉద్యోగ పదవి విరమణ సందర్భంగా మంగళవారం ఏరియా సిక్క అసోసియేషన్ తరపున జనరల్ మేనేజర్ కార్యాలయం హాలులో జరిగిన ఆత్మీయ పదవి విరమణ కార్యక్రమంలో ప్రసాదరావు దంపతులను ఘనంగా శాలువాలు ,పూలమాలలతో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో సిక్క అసోసియేషన్ ప్రతినిధులు కన్నం సాంబయ్య, కోతి శ్రీధర్, బద్రి బుచ్చయ్య,గోషిక మల్లేష్, నవీన్, రాధాకృష్ణ, బాలయ్య, రాజేష్, నరేష్, మసాది శ్రీనివాస్, సురేష్, సందీప్, ప్రశాంత్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి ,జి,ఎం ఓ కార్యాలయం మినిస్టరియల్ స్టాఫ్ పాల్గొన్నారు.



# తెలంగాణ స్టేట్స్ ఎయిడ్స్ కంట్రోల్ క్విజ్ కాంపిటీషన్లో మంచిర్యాల జిల్లాకు రెండవ బహుమతి

## అభినందనలు తెలిపిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత




**మంచిర్యాల ,2,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

హైదరాబాదులో తెలంగాణ స్టేట్స్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ మంగళవారం నిర్వహించిన క్విజ్ కాంపిటీషన్లో మంచిర్యాల జిల్లాకు రెండవ బహుమతి స్టేట్ లెవెల్ లో రావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత వైద్య సిబ్బందికి ఎయిడ్స్ కంట్రోల్ , అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి అభినందనలు తెలిపారు .తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నిర్వహించినటువంటి క్విజ్ కాంపిటీషన్ అందు మంచిర్యాల కార్మల్ స్కూల్ విద్యార్థులు స్టేట్ లెవెల్ లో సెకండ్ ప్రైజ్ గెలుపొందడం జరిగింది ఈ కార్యక్రమంలో దిశా సిపి ఎం నీలిమ , కార్మెల్ స్కూల్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది వీరిని ప్రోగ్రాం ఆఫీసర్ అయినటువంటి సుధాకర్ నాయక్ సారు అభినందించడం జరిగింది. అక్షిత జాక్ హెూట్ల, మంచిర్యాల కార్మెల్ హైస్కూల్ కు చెందిన ఆదిత్య సోనా, బయాలజీ టీచర్ ఈ హెూలీ బాహ్, సిపిఎం మంచిర్యాల నీలిమ లు బహుమతులను పొందారు . ఈ కార్యక్రమంలో టి ఎస్ ఏ సి ఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వరరావు ఐఏఎస్, జెడిబిఎస్డి డాక్టర్ శిల్ప, జెడి ల్యాబ్ సర్వీసెస్ హరిత, ఐ ఈ సి డిప్యూటీ డైరెక్టర్ జి.రమేష్, ఏడి కే దివ్య ప్రణీత, ఈ డి డాక్యుమెంటేషన్ దేవయ్య పాల్గొన్నారు.

## తాండూర్ లో బీఆర్ ఎస్ శ్రేణుల ఆందోళన...

**తాండూర్: సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి)**

కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ విచారణను కోరుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో దానిని ఉపసంహరించుకోవాలని నిరసిస్తూ బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తాండూరు మండలం ఐబీ కేంద్రంలో పార్టీ శ్రేణులు నిరసన తెలిపారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను సమర్థంగా తిప్పికొట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలో భాగంగా తాము కూడా అందరం కేసీఆర్ కు మద్దతుగా నిరసన తెలుపడం జరిగిందని వారు తెలిపారు.. సిబిఐ పేరిట కాళేశ్వరాన్ని ఎండబెట్టే కుట్ర చేస్తుందని గోదావరి జలాలను వేరే ప్రాంతానికి తరలించేలా పాలక ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని దానిపై ఆరోపణలు చేసినందుకే ఇలాంటి తప్పుడు నివేదికలు పంపి తమ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. తెలంగాణ వరదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసివేసి మన గోదావరి జలాలను ఇతర ప్రాంతాలకు తరలించే ఆలోచనతో పాలక ప్రభుత్వం సిబిఐ పేరిట ప్రాజెక్టును ఎండగట్టే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి తప్పుడు ఆరోపణలు నివేదికలను ఉపసంహరించుకోకపోతే తెలంగాణ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని వారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బ దత్తమూర్తి, నాయకులు పూసాల ప్రణయ్ కుమార్, దత్తాత్రేయరావు, ఎలుక రామ్ చందర్ మాసాడి శ్రీరాములు, బోనగిరి చంద్రశేఖర్, మద్దిబోయిన అర్జున్, జాడి పోశం, అబుసాదు, బాబు ఖాన్, హనీఫ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాళేశ్వరంపై కాంగ్రెస్ చేస్తున్న కుట్రలపై ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ధర్నా

**ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లా క్రైమ్ రిపోటర్ సెప్టెంబర్ 02 ప్రజా జ్యోతి**





ఆసిఫాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ చౌరస్తా లో కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రపూరిత ఆరోపణలు చేస్తూ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు పై, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పై నిందలు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేడు ఆసిఫాబాద్‌లో ఎమ్మెల్యే కోవ లక్ష్మి భారీ ధర్నా నిర్వహించారు.బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి తో కలిసి ఆసిఫాబాద్ బి.ఆర్.ఎస్ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు.ఈ ధర్నా లో ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించడానికి "డైవర్షన్ పాలిటిక్స్"కు పాల్పడుతోందని, గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా అద్భుతంగా పనిచేసిన కాళేశ్వరం ప్రాజెక్టును ఇప్పుడు పలచటి పునాదులతో కూడిన ప్రాజెక్టుగా చిత్రీకరించడం వెనుక దుర్బుద్ధి ఉందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయాలకు వాడుకుని తెలంగాణ రైతులకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారుఓటుకు, నోటు కేసులో దొరికిన దొంగ కాళేశ్వరం పై తప్పుడు ప్రచారాలు చేస్తూ రాసక్షానందం పండుతున్న రేవంత్ రెడ్డి అసెంబ్లీలో కూడా హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు కోసం పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ఇస్తా అంటే అడ్డగోలుగా మంత్రులు పదే పదే అడ్డు రావడం ఇచ్చిన హామీలు పక్కకు పెట్టి ప్రజలను మోసం చేస్తూ, అభివృద్ధి, రాష్ట్ర ప్రయోజనాలకోసం దృష్టి పెట్టకుండా రాహుల్ గాంధీ డబ్బు మూటలు పంపుతూ తెలంగాణ ప్రజలను పిడుస్తున్న మీ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం కాళేశ్వరం ప్రాజెక్టు పై మీకు అహగాహన ఉన్నదా కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా అని పేర్లు మారిస్తే సరిపోదు. మీకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బుద్ధి చెప్తారని ప్రజా పాలన కాదు రాక్షస పాలన నడుస్తుంది ఎమ్మెల్యే ఆరోపించారుమీ కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు లో అవినీతి లేదు రేవంత్ రెడ్డి అడిస్తున్న డ్రామా అందుకే నేను అసెంబ్లీ కి రాలేదు అని స్పష్టంగా చెప్పాడు ని పార్టీ నేతలే నిన్ను నమ్మట్లేదుఇకనైనా బుద్ధి తెచ్చుకో ఎలాంటి మచ్చలేని మా నాయకుడు కెసిఆర్ పై అబద్దాలు సృష్టిస్తు ఇబ్బంది పెట్టె ప్రయత్నం చేస్తున్నావు కబడ్డార్ రేవంత్ రెడ్డిఈ రోజు హైకోర్టు కూడా కెసిఆర్ పై ఎలాంటి విచారణ చెయ్యద్దు అని తీర్పు వచ్చింది ఈ తీర్పు మీ ప్రభుత్వానికి ఒక చెంప పెట్టు లాంటిది

కొమురం భీం వట్టివాగు ఆడా ప్రాజెక్టు లు కుంగి డ్యామేజ్ అయ్యాయి కవర్లతో కప్పి కవర్ చేస్తున్నారు మేము ఎవరి పై కేసు పెట్టాలిరేవంత్ చంద్రబాబు కు, చంద్రబాబు మోడీ మెప్పు కోసం పాకులడుతూ బనకచర్ల కోసం కోసం ఆడుతున్న డ్రామాలుబి.ఆర్.ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందని, కాళేశ్వరం కుట్ర పై కాంగ్రెస్ విషం చిమ్ముతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలను ప్రజలు అన్ని గమనిస్తున్నారు అని అన్నారుఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మరియు ప్రజలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కబ్జా అవుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు?..

**రియల్ ఎస్టేట్ కబ్జాలను అడ్డుకోవాలి**

**ఎమ్మెల్యే, ఏంపీలు ప్రభుత్వ భూములపై దృష్టి సారించాలి.**

**పేదలకు ప్రభుత్వ భూములను కేటాయించాలి.**

**ప్రెస్ మీట్ లో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్ డిమాండ్**




లక్షెట్టిపేట, సెప్టెంబర్ 2(ప్రజాజ్యోతి): ప్రభుత్వ భూములు కబ్జా అవుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాదసి రవీందర్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షెట్టిపేట మున్సిపాలిటీతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములతో పాటు చెరువులు, కుంటలు, ఇరిగేషన్ కాలువలు కూడా కబ్జాకు గురవుతున్నాయన్నారు. పట్టణంలోని మోదెల శివారులోని సర్వే నెంబర్ 59/అ లోని ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేశారని ఆరోపించారు. అదే విధంగా బోట్లకుంట, మంగలి కుంట, చాకలి కుంట చెరువులు కబ్జాలకు గురవుతున్నాయని వివరించారు. బోట్లకుంటలోని ఇందిరమ్మ గద్దె ప్రాంతంలోని కెనాల్, ఆ పరిసర ప్రాంత ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్టు వెల్లడించారు. మున్సిపాలిటీ, మండలంలోని పలు చెరువులకు ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్ హద్దులను నిర్ధారించాలన్నారు. ఈ కబ్జాలపై రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు చూసిచూడనట్లు ఎందుకు వ్యవహరిస్తున్నారో తెలపాలని ప్రశ్నించారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, ఎంపీ వంశీ కృష్ణ లు ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ స్థలం ఉంటేనే ప్రజల కోసం పలు కార్యాలయాలను నిర్మించవచ్చన్నారు. అనంతరం బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆగడాలకు హద్దులు లేకుండా పోతున్నాయని, ఇప్పటికే మందమర్రి మండలంలో ఇదే విధంగా కబ్జాలు జరిగితే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి పలు ప్రభుత్వ భూములను కాపాడినట్లు వెల్లడించారు. ముఖ్యంగా ప్రభుత్వ నిషేదిత భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు లే అవుట్ పేర్ల తో రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారన్నారు. ప్రభుత్వ నిషేధిత జాబితాలోని భూములను ఎలా రిజిస్ట్రేషన్ చేస్తున్నారో ఆయా శాఖల అధికారులకే తెలియాలన్నారు. నాలా కన్వర్షన్ లేకుండా రిజిస్ట్రేషన్ లు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి రియల్ ఎస్టేట్ వ్యాపారులు గండి కొడుతున్నారని తెలిపారు. మున్సిపాలిటీతో పలు గ్రామాల్లో వెంచర్లు వేసి చుట్టూ పక్కల ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జాలు చేస్తున్నట్లు తెలిపారు. సరైన అనుమతులు లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములను విక్రయిస్తున్న కూడా అధికారులు మామూలుగా తీసుకుంటున్న నేపథ్యంలో త్వరలో బీఎస్పీ ఆధ్వర్యంలో ఆందోళనలు కూడా చేపడతామని హెచ్చరించారు. రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై తమ వైఖరి మార్చుకోవాలన్నారు. ఇప్పటికైన ప్రభుత్వ భూములను కాపాడి వాటికి హద్దులను నిర్ణయించి, ఆ స్థలాల్లో బోర్డు లను ఏర్పాటు చేయాలన్నారు.

# నూతన విద్య విధానం-2020 రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి

### జిల్లా అధ్యక్ష-కార్యదర్శులు దాగం శ్రీకాంత్,ఈదునూరి అభినవ్

### జిల్లా కేంద్రంలో వేలాది మంది విద్యార్థులతో భారీ ర్యాలీ ప్రదర్శన




మంచిర్యాల ,2,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):

నూతన విద్య విధానం-2020 రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని, పెండింగ్ ఫీజు రియంబర్స్ మెంట్స్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయాలి తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని, రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కారించాలని భారత విద్యార్థి ఫెడరేషన్( ఎస్ ఎఫ్ ఐ ) జిల్లా అధ్యక్ష-కార్యదర్శులు దాగం శ్రీకాంత్,ఈదునూరి అభినవ్ లు డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ( ఎస్ఎఫ్ఐ)తెలంగాణ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో వేలాది మంది విద్యార్థులతో భారీ ర్యాలీ ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా అధ్యక్ష-కార్యదర్శులు దాగం శ్రీకాంత్,ఈదునూరి అభినవ్ లు మాట్లాడుతూ, ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 7 సంవత్సరాల నుండి 8,641 కోట్ల పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్ మెంట్స్ లను వెంటనే విడుదల చేయాలన్నారు . ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు పెండింగ్ మెస్, కాస్మోటిక్ ఛార్జీలు విడుదల,తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని, నూతన విద్య విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీ లో తీర్మానం చేయాలన్నారు . పలు డిమాండ్లపై మంచిర్యాల జిల్లా కేంద్రంలో వేలాది మంది విద్యార్థులతో భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు .రాష్ట్రంలో గత ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థుల ఫీజులపై తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఇప్పటివరకు కనీసం విద్యార్థులకు న్యాయం చేసే విధంగా కనీసం ఒక్క చర్చ కూడా చేయడం లేదన్నారు. పెండింగ్ ఫీజు రీయంబర్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రైవేటు యాజమాన్యాలు విద్యార్థులు సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదని, వారికి ఉద్యోగాలు, ఇతర కోర్సుల్లో ప్రవేశానికి పూర్తి ఫీజులను వసూళ్లు చేస్తున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి ఫీజుల బకాయిలను తక్షణమే విడుదల చేసి పేద, మధ్యతరగతి విద్యార్థులకు న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోందన్నారు .గతంలో ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరితే కొత్తగా రూల్స్ పెట్టి విద్యార్థుల జీవితాలతో చెలగటం ఆడుతుందని, విద్యార్థులకు అన్యాయం చేసేవిధంగా అడుగులు వేస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత 9 నెలలుగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయలేదు, గురుకులాలలో యూనిఫామ్స్, టెక్స్ట్ బుక్స్ ఇంకా పూర్తిస్థాయిలో ఇవ్వలేదన్నారు . యూనివర్సిటీల సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల పేరుతో ఫీజులను వసూళ్లు చేస్తున్నారని, సీజనల్ వ్యాధులు వచ్చి విద్యార్థులు వసతిగృహాలు, గురుకులాలు, కెజిబివిలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వచ్చే అకాడమీక్ లో నూతన విద్య విధానాన్ని తీస్కోనిరాబోతుందని, దీని వల్ల పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువు దూరం అయ్యే ప్రమాదం ఏర్పడుతుందని, దీని వల్ల ప్రైవేట్, కార్పొరేట్ శక్తుల చేతుల్లోకీ విద్య వ్యవస్థ ఉంటుంది కాబట్టి అడ్డగోలుగా ఫీజుల వసూళ్లకు పాల్పడతారని దీన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ తీవ్రంగా కండిస్తుందన్నారు . తక్షణమే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో నూతన విద్య విధానన్ని అమలు చేయకుండా తీర్మానం చేయాలని, లేకుంటే మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా అనేక ఉద్యమాలకు పిలుపు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ-కార్యదర్శి నిఖిల్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ రత్నవేణి,జిల్లా కమిటి సభ్యులు భారత్, రాంచరణ్, రామకృష్ణ, హర్షవర్ధన్, ప్రదీప్, ప్రతీక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు... మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐ,బి.చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరసన



మంచిర్యాల ,2,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం మంచిర్యాల మాజీ ఎంఎల్ఏ నడిపెల్లి దివాకర్ రావు ఆదేశానుసారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో భారీ ఎత్తున బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరసన చేపట్టారు . మంచిర్యాల పట్టణ అధ్యక్షులు గాదె సత్యం , మంచిర్యాల కార్పొరేషన్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన,కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు ఖండిస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐ.బి.చౌరస్తా అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ,ముఖ్యమంత్రి పై విమర్శలు చేశారు . కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు .ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,తెలేన్గాన బొగ్గు గని కార్మిక సంఘం (టి.బి.జి.కే ఎస్ ) నాయకులు,కార్యకర్తలు,బిఆర్ఎస్ పార్టీ సభ్యులందరూ పాల్గొన్నారు.

# వినాయక మండలి ప్రసాద వితరణలో ఆకుడొప్పలే వాడాలి

మంచిర్యాల ,2,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):

వినాయక మండలి ప్రసాద వితరణలో ఆకుడొప్పలే వాడాలని టిఎన్జీవోస్ కాలనీ హౌసింగ్ బోర్డ్ సొసైటీ కమిటీ అధ్యక్షులు గడియారం శ్రీహరి, కార్య నిర్వహణ అధ్యక్షుడు పర్యావరణవేత్త గుండేటి యోగేశ్వర్ లు పిలుపు నిచ్చారు . మంచిర్యాల కలెక్టరేట్ రోడ్ లోని టిఎన్జీవోస్ కాలనీ హౌసింగ్ బోర్డ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పర్యావరణహిత వినాయక మండలిలో భక్తులు సింగల్ యూస్ ప్లాస్టిక్ ను వినియోగించకుండా ప్రతిరోజు ప్రసాద వితరణలో ఆకు డొప్పలను, అన్నదానం అల్పాహారదానాల్లో, స్టీలు ప్లేట్లు ,స్టీలు గ్లాసులను, వివిధ రకాల పూజల్లో, అరటి ఆకులు, కాగితం,తో చేసిన ప్లేట్లు, స్టీలు, ఇత్తడి వెండి, తో చేసిన పాత్రను, వెదురు బుట్టలను వినియోగిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. నిర్వహణ కమిటీ అధ్యక్షులు గడియారం శ్రీహరి, కార్య నిర్వహణ అధ్యక్షుడు పర్యావరణవేత్త గుండేటి యోగేశ్వర్ లు మంగళవారం మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులమైన టిఎన్జీవోస్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలను గౌరవిస్తూ మా వినాయక వినాయక మండలిని పర్యావహిత వినాయక మండలిగా తీర్చిదిద్దేందుకు కమిటీ సభ్యులు, మహిళా సభ్యులు, కాలనీవాసులు, ఐకమత్యంగా కృషి చేస్తున్నామని తెలిపారు. నేడు అన్నదానం న్యాయవాది, ఫోక్సో చట్టం పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుదారి రాంబాబు శోభారాణి దంపతులు చేశారు. ఉదయం పూజల్లో పోరండ్ల శ్రీనివాస్ కళ్యాణి దంపతులు పాల్గొన్నారు. కాగా పర్యావనహిత వినాయక మండలికి కాలనీవాసి రంగా గౌడ్ 50 స్టీలు ప్లేట్లను, స్టీలు గ్లాసులు ఆకుడొప్పలను కానుకగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండలి బాధ్యులు పొన్నమల్లయ్య, మొండయ్య ,రామ్ మోహన్, శ్రీపతి బాబు, నాగేశ్వర్, తిరుపతి రెడ్డి, పి.స్వర్ణ, బి. అరుణ,కళావతి, రమాదేవి, పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.



# తహశీల్దార్ కార్యాలయంలో అవినీతి

### లిబిప్రజల పాలిట శాపంగా మారిన లంచాలు

బెల్లంపల్లి సెప్టెంబర్ 2 (ప్రజ జ్యోతి)

అవినీతి రహిత పాలన అనేది ప్రజల హక్కు ఇటీవల కాలంలో అవినీతి అనేది ప్రభుత్వ కార్యాలయాల్లో ఒక పెద్ద సమస్యగా మారింది. ముఖ్యంగా బెల్లంపల్లి తహశీల్దార్ కార్యాలయాల్లో ఇది మరింత తీవ్రంగా ఉంది.భూమికి సంబంధించిన రికార్డులు, పట్టా పాస్ బుక్‌లు, సర్వే నంబర్లు, కుల ధ్రువీకరణ పత్రాలు ఆదాయ




ధృవీకరణ, క కుటుంబ సభ్యుల సర్టిఫికేట్, అర్హులైన వారికి రేషన్ వంటి వాటి కోసం ప్రజలు నిత్యం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ఈ పనుల కోసం వెళ్ళిన వారికి సరైన సహకారం అందకపోవడమే కాకుండా, పనులు త్వరగా పూర్తి చేయాలంటే లంచాలు ఇవ్వాలనే డిమాండ్ కూడా పెరుగుతోంది. ఇది సామాన్య ప్రజలను ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. ప్రభుత్వాలు పారదర్శకత పెంచడం కోసం, ప్రజల ఇబ్బందులు తగ్గించడం కోసం ఆన్‌లైన్ సేవలను అందుబాటులోకి తెచ్చాయి. మీ సేవ, ఈ-సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాయి. కానీ, ఈ దరఖాస్తులు కార్యాలయాలకు చేరిన తర్వాత కూడా పనుల జాప్యం జరుగుతోంది. దరఖాస్తులు ప్రాసెస్ చేయాలంటే, వాటిని అధికారి ముందుకు తీసుకెళ్లాలంటే లేదా చివరిగా సంతకం పెట్టాలంటే కూడా కొంత మొత్తం ముడుపులు ఇవ్వాల్సి వస్తుంది. ఒకవేళ ఎవరైనా డబ్బులు ఇవ్వడానికి నిరాకరిస్తే, వారి దరఖాస్తులు రోజుల తరబడి లేదా నెలల తరబడి పెండింగ్‌లో ఉండిపోతున్నాయి.

### ప్రజల పాలిట శాపంగా మారిన దళారులు

ఈ లంచాల వ్యవహారంలో కొందరు దళారులు కూడా ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. వీరు కార్యాలయాల వెలుపల తిరుగుతూ, ప్రజలను ఆకర్షించి, పనులు త్వరగా చేయిస్తామని నమ్మబలికి డబ్బులు వసూలు చేస్తున్నారు. వీరు అధికారులు, సిబ్బందితో కుమ్మక్కై ఈ దందా నడిపిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనివల్ల సరైన అర్హత ఉన్న వారికి కూడా సరైన సమయానికి పనులు పూర్తి కావడం లేదు. ఇది ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీస్తుంది.

### ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

ఈ సమస్యపై పై అధికారులు తక్షణమే స్పందించాలని, కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అవినీతికి పాల్పడిన అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవడమే కాకుండా, దళారుల వ్యవస్థను కూడా సమూలంగా తొలగించాలని కోరుతున్నారు. ప్రజల ఫిర్యాదులను స్వీకరించడానికి ఒక ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని, వాటిపై త్వరగా స్పందించి పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. అవినీతి రహిత పాలన అందించడం ద్వారానే ప్రజలకు ప్రభుత్వ కార్యాలయంపై నమ్మకం పెరుగుతుందని, తద్వారా సుపరిపాలన సాధ్యమవుతుందని అభిప్రాయపడుతున్నారు.

# ఇంకెన్నాళ్లు పేదల బతుకులు ఇలా!

## కురుస్తున్న వర్షాలకు పేదల బతుకులు గందరగోళం?

## ఉన్న ఇండ్లు వర్షాలకు శిథిలావస్థకు చేరిన ఇండ్లు కుప్ప కూలి పోతున్నాయి

## ఆర్థిక సహాయం, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని బాధితుల ఆవేదన

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):**

ప్రభుత్వాలు మారినా కాలాలు మారిన మనుషులు అంతరించి పోతున్న పేదల బతుకులు మాత్రం నేటికి మారడం లేదని కొందరి బతుకు జీవితం చూస్తుంటే వింటుంటే బాధేస్తుంది. ఏండ్ల తరబడి కష్టనష్టాలను అనుభవిస్తున్న తమకు ప్రభుత్వ పథకాలకు అంది అందని దూరంలో ఉంటున్నాయని తెలుస్తుంది. నేటికి అవే బతుకులు అవే రోజులు అన్నట్లుగా పేదల బతుకులు గందరగోళంగా ఏర్పడ్డాయి. కుటుంబ బతుకు పోషణ దెరువు కని వలస కిరాయికి ఉంటూ కూలీలుగా,కూలి డ్రైవర్లుగా కొందరు బతుకుతున్నారు. అలాంటి వారు ప్రభుత్వ పథకాలకు అందిఅందని దూరంలో ఉన్నట్లు సమాచారం అందిస్తున్నారు. స్థానికంగా బతకడానికి గ్రామంలో సరిపడా భూములు ఉన్న పెట్టుబడి పెట్టుకుని స్థోమత లేక అప్పుల పాలై ఆత్మహత్యలే శరణ్యం అవుతుంన్నాయి. ఆనాటికి ఈనాటికి పేదల బతుకులు వర్ణనాతీతం అనే చెప్పాలి. కొందరి జీవిత గాథలు వింటుంటే కంట్లో కన్నీళ్లు ఆగవు వారికి సరైన ఇండ్లు ఉండవు చుట్టుపక్కల మట్టి గోడలు పెంకుటిల్లు రేకుల షెడ్లు చుట్టుపక్కల తడకల్లోనే అయ్యోపాపం అనే స్థితిలో మగ్గిపోతున్నారు. అస్సలు ఇలాంటి వారికి ఏదైనా ఏవైనా మొదటగా ప్రభుత్వ ఫలాలు పథకాలు దగ్గుతాయా అంటే అవి అంది అందని పడని లోకల్ లీడర్లే వరకే పరిమితం అవుతూ అర్హులైన వారందరికీ అన్యాయమే పథకాలు ఫలాలు అన్న రీతిలో ఓటమి పాలవుతున్నారు. సమయానికి తినటానికి తిండి ఉండదు గ్రామానికి రావడానికి కిరాయి ఉండదు ఇంట్లో పిల్లలు అవే సర్కారు బడులు వచ్చిరాని చదువులు చదివిందో లేదో కూలి పనికి ఇతర పాసి పనులకు పోవాల్సి ఉంటుంది. పైస్థాయి చదువులు చదివేందుకు రూపాయి ఉండదు పూట గడవడమె దినదినము నరకప్రాయం అలాంటిది పైస్థాయి చదువులు ఎక్కడ దరికి చేరుతాయి. కూలికి పోతే కానీ బుక్క నోట్లోకి ముద్ద దొరకదు డ్రైవర్ గా చేయనిదే నాడీ కదాలదు అలాంటి జాబితాలో ఉన్న వారెందరో చెబితే తీరునా ఏడిస్తే మారునా కాళ్ళు మొక్కితే కనికరిస్తారా ఏళ్ళు పడితే పాపం అంటారా ఇలా ఏం చేయాలో ఏం చేస్తే వాళ్ళ బతుకులు గుట్టెక్కు తాయో ఆ భగవంతుడికె ఎరుక అంటారు. ఆ పేద హృదయాలు ఇక వారి గోసలు వారి బతుకులు విలేఖరి గా రాయాలా రచయితగా రాయాలా రాతలు రాసిన సృష్టించిన బ్రహ్మ గా రాయాలా ఇలా ఏమై రాయను ఎంతని రాయను ఏమై రాసిన బతుకులు మారేనా అనేది గమనార్హం అతిశయోక్తి కాక మరేమీ విశ్వంభర జగ మెరిగిన సత్యానికి సత్వర న్యాయం జరగాలని ఆ దేవుడిని మొక్కుదాం: ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని వాంకిడి మండలం సరండి గ్రామానికి చెందిన నిరుపేద కూలి డ్రైవర్ గంగారాం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షాలకు శిథిలావస్థకు చేరిన తన ఇల్లు కులిపోయిందని తెలిపారు. అధికారులు స్పందించి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని అధికారులను వేడుకుంటున్నారు. తాను కిరాయికి వేరొక్క గ్రామానికి వెళ్లి కూలి డ్రైవర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ ఓట్లు ఉన్నప్పుడు ఇతర అవసరాలకు గ్రామానికి వచ్చి గ్రామంలో ఎనకటికి కట్టుకున్న ఇంట్లో ఉండేవారమని అన్నారు. ఇప్పుడు అది కూడా లేకుండా పోయిందని వాపోయారు. ప్రభుత్వం,ఉన్నతాధికారులు స్పందించి తనకు తక్షణ ఆర్థిక సహాయం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతున్నారు. ఎనకటికి కాంగ్రెస్ ప్రభుత్వమే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆదుకుందని,అప్పట్లో లోకల్ లీడర్లే తమ పరిస్థితులను కసి కట్టి ఇల్లు కట్టినట్లు బిల్లులు లేపుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అప్పట్లో ఇంతకంటే కఠిన పరిస్థితుల్లో బతుకుతున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకున్నా ఫలితం లేకుండా పోయిందని ఆరోపించారు.

# సమన్వయంతో పనిచేసి లక్ష్యాలు సాధించాలి, ఇకపై రోజుకు 1.8 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలి

## రోజుకు 2.10 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరగాలి, అన్ని ఏరియాల్లోనూ పొదుపు చర్యలు పాటించాలి

## ఏరియా జీఎంలకు సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టీకరణ



**మంచిర్యాల ,2,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

బొగ్గు రంగంలో పోటీని ఎదుర్కోవడానికి వీలుగా ప్రతీ ఒక్క ఉద్యోగి తమ వంతు బాధ్యతగా బొగ్గు నాణ్యత పెంపుదలకు, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడానికి కృషి చేయాలని సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. మంగళవారం సింగరేణి భవన్ నుంచి అన్ని ఏరియాల జీఎంలతో నిర్వహించిన బొగ్గు ఉత్పత్తి, నూతన ప్రాజెక్టుల పురోగతిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా అన్ని ఏరియాల్లోనూ అనవసర దుబారాను నివారించి పొదుపు పాటించేలా ఏరియాల యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని, నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడంలో అన్ని విభాగాలు, అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని, ఇందులో అలసత్వాన్ని ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

ఈ ఏడాది కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఉత్పత్తికి విఘాతం కలిగిందని, జరిగిన నష్టాన్ని పూడ్చుకుని, ప్రస్తుత లక్ష్యాలను సాధించడానికి ఇకపై రోజుకు 1.8 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.10 లక్షల బొగ్గు రవాణా సాధించాలని లక్ష్యం నిర్దేశించారు.. రోజుకు 12.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని, వర్షాకాలం ఓపెన్ కాస్టు గనుల ఉత్పత్తిపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో భూగర్భ గనుల్లో ఉత్పత్తిని పెంచేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని, యంత్రాల వినియోగాన్ని పెంచాలని, ప్రతీ ఒక్క ఉద్యోగికి కేటాయించిన 8 గంటల షిఫ్ట్ సమయాన్ని కంపెనీ ఉత్పాదకతకు వినియోగించేలా చూడాలన్నారు. కొత్త ప్రాజెక్టుల పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, సింగరేణి ఆస్తుల పరిరక్షణ విషయంలోనూ ఎస్టేట్స్ విభాగం అధునాతన సాంకేతికతను వినియోగించుకోవాలని, రికార్డులను ఆన్లైన్ చేయాలన్నారు. ఈ ఏడాది ప్రారంభించనున్న కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన అన్ని అనుమతులు వెంటనే సాధించాలని, కొత్తగూడెంలో వీకే కోల్ మైన్, ఇల్లందులో జేకే ఓసి గనులను త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ ఏడాది ప్రారంభించ దలచుకున్న మూడు గనుల వల్ల 10 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని, అలాగే వచ్చే ఏడాది ప్రారంభించాలనుకుంటున్న గనుల వల్ల మరో 10 మిలియన్ టన్నుల ఉత్పత్తిని పెంచుకోవడానికి అవకాశం ఉంటుందని, ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని వీటి అనుమతుల పురోగతిపై రోజు వారీగా సమీక్ష నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు ఎల్.వి సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, ఎం తిరుమలరావు, ఈడీ కోల్ మూవ్మెంట్ , బి. వెంకన్న, జీఎం( కోఆర్డినేషన్, మార్కెటింగ్) , టి.శ్రీనివాస్, జీఎం(సీపీపీ) ఎ.మనోహర్ పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు.




**జన్నారం,సెప్టెంబర్2(ప్రజాజ్యోతి)**

ఈ నెల 5వ తేదీన నిర్వహించే గణేష్ నిమజ్జనం కోసం పొనకల్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న చెరువు వద్ద చేసిన ఏర్పాట్లను తహశీల్దార్ రాజా మనోహర్ రెడ్డి, ఎస్.ఐ గొల్లపెల్లి అనూష మరియు ఎంపీడీఓ ఉమర్ షరీఫ్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం కోసం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలని సూచించారు. నిమజ్జనం సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఉంటుందని,గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొనకల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రేగొండ రాహుల్ గుప్తా పాల్గొన్నారు

# స్టిపిపి ఏరియా గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బానోత్ తిరుమల్ ఎన్నిక

## ఎస్టిపిపి మెయిన్ గేటు ముందు సింగరేణి స్థలంలో డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని లి ఏర్పాటు చేయాలి




**మంచిర్యాల ,2,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

సింగరేణి కాలరీస్ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎస్టిపిపిలో నూతన గిరిజన ఉద్యోగుల బ్రాంచ్ కమిటిని ఎన్నుకున్నారు . ఈ సమావేశంలో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంట్రల్ ప్రెసిడెంట్ డి. పంతుల ఆధ్వర్యంలో ఈ కమిటిని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన నూతన కమిటి ఎస్టిపిపి ఈడి సిహెచ్ చిరంజీవి ని కలిసి ఎన్నికైన బ్రాంచ్ కమిటి సభ్యుల నియామకపు పత్రాన్ని అందజేసి, కమిటి సభ్యులను పరిచయం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటి సభ్యులు ఈడి సిహెచ్ చిరంజీవికి ప్లాంటు లో నెలకొన్న సమస్యలను తెలిపారు. ఎస్టిపిపి మెయిన్ గేటు ముందు సింగరేణి స్థలంలో డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయవలసిందిగా వినతి పత్రము ఇచ్చారు . ఈ సందర్భంగా ఎస్సి, ఎస్టి , బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘాలు తొందరగా డా,, బి. ఆర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు ప్రక్రియ చేపట్టాలని కోరారు

# అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్లు







### 230 మంది లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్ల పట్టాలు పంపిణీ

### ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

### రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి):** అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్లను అందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలం రామకృష్ణాపూర్ ప్రాంతంలో గల ఆఫీసర్స్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, అధికారులతో కలిసి హాజరై లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్ల పట్టాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా అర్హులకు అందని రేషన్ కార్డులను ప్రభుత్వం అందించిందని, 500 రూపాయలకు రాయితీ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా పథకంలో 20వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేసి పంట సాగుకు ముందే పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా జిల్లాలో అందుబాటులో ఉందని, సాగు దశకు అనుగుణంగా రైతులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫర్టిలైజర్ డీలర్లు రైతులకు కార్యచరణ ప్రకారం యూరియా, ఇతర ఎరువులను అందించాలని, రైతులకు విక్రయించిన వాటికి సంబంధించి రసీదులు చారి చేయడంతో పాటు రికార్డులు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఇటీవల అక్రమ రవాణా జరుగుతున్న వాహనాన్ని పట్టుకొని కేసులు నమోదు చేయడం జరిగిందని, ఫర్టిలైజర్ డీలర్లు నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు, సాగు చేస్తున్న భూమి వివరాలు, ఆధార్ అనుసంధానం ప్రకారం అధిక మొత్తంలో యూరియా, ఇతర ఎరువుల కొనుగోలు చేసినట్లయితే వివరాలపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని తెలిపారు. రెండు పడక గదల ఇండ్లను అర్హులకు మాత్రమే అందిస్తామని, ఉద్యోగులు, ఇండ్లు కలిగిన వారు, అనర్హులకు కేటాయించడం జరుగదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు రాని అర్హులైన వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో మాత్రమే ఇల్లు నిర్మించుకోవాలని, బిల్లులు మంజూరు చేసేందుకు సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 3 వేల ఇందిరమ్మ ఇండ్లకు 1 లక్ష రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు.అనంతరం 230 మంది లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా భీమారం మండల కేంద్రానికి చెందిన తగరపు కావ్య కు మంజూరు చేసిన 10 లక్షల రూపాయల విలువ గల సంచార చేపల విక్రయ వాహనం ప్రారంభించారు. ఇందులో 6 లక్షల రూపాయలు ప్రభుత్వం రాయితీ అందించగా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 4 లక్షల రూపాయల స్వయం సహాయక సంఘాల రుణ సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్ట్ పోలింగ్ స్టేషన్ వివరాలువిడుదల...



**బేజ్జూర్ సెప్టెంబర్ 02(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర ఎన్నికల సంఘం. జిల్లాకలెక్టర్ఆదేశాలమేరకుఫైనల్ ఓటర్ లిస్ట్.పోలింగ్ స్టేషన్ వివరాలు 22గ్రామపంచాయితీలలో ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో ప్రవీణ్ కుమార్.ఎంపివో గౌరి శంకర్.జూనియర్ అసిస్టెంట్ సోహేల్.సిబ్బంది పాల్గొన్నారు.

## సిర్పూర్(టి)లో యూరి యా కొరతను నిరసిస్తూ రైతులతో కలిసి మెయిన్ రోడ్డుపై ధర్నా చేపట్టిన బిఆర్ఎస్ పార్టీ నాయ కులు




కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలో యూరియా కొర తతో ఇబ్బంది పడుతున్న మండల వ్యవసాయ రైతు లు నెలల తరబడి యూరి యా కొరకు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న సంబంధిత శాఖ అధికారు లు కనికరించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ రోజు మండల కేంద్రంలోని అన్ని గ్రామాల రైతులు రోడ్డుపైకి వచ్చారు.బిఆర్ ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఆస్లంబిన్ అబ్దుల్లా ఆధ్వర్యంలో నాయకులతో కలిసి మండల రైతులకు మద్దతు ఇచ్చి రైతులతో కలిసి మెయిన్ రోడ్డుపై ధర్నా నిర్వహించారు. యూరియా కొరత ను నివారించని ప్రభుత్వం గద్దె దిగాలని, సీఎం డౌన్ డౌన్, ఎమ్మెల్యే డౌన్ డౌన్,కలెక్టర్ రావాలి, ఏవో రావాలి తాసిల్దార్ రావాలి అంటూ నినాదాలు చేస్తూ గంట న్నర పాటు ట్రాఫిక్ కు స్తంభింపజేసి మెయిన్ రోడ్డుపై ధర్నా నిర్వహించ డంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచి ఉండడంతో రెండు వైపుల నుండి కిలో మీటర్ల వరకు ట్రాఫిక్ అంత రాయం ఏర్పడింది పోలీసు లు రంగ ప్రవేశం చేసి యూ రియా కొరత సమస్యను అధికారుల ద్వారా పరిష్క రించుకోవాలని నచ్చ జెప్పిన వినకుండా రోడ్డుపై కూర్చోవడంతో పోలీసులు వారిని అదుపులో తీసుకో ని ట్రాఫిక్ సమస్యను నివా రించడంతో పోలీస్ జులుం నశించాలి,పోలీస్ నశించా లి అంటూ వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని ముట్టడించారు. అగ్రికల్చర్ ఆఫీసర్ గిరీష్ తో యూరి యా కొరతను నివారించా లని వాగ్వివాదం చేయగా వచ్చింది వచ్చినట్టు అంద జేస్తున్నామని రాంది ఎక్కడి నుండి ఇవ్వాలని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అస్లాం బిన్ అబ్దుల్లా మాట్లాడు తూ!రైతులు యూరియా కొరకు నానా అవస్థలు పడుతుంటే కాంగ్రెస్ ప్రభు త్వానికి చిత్తశుద్ధి లేదని యూరియా ఎరువులు అందీయ లేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫ మైందని రైతే రాజు అన్న గొప్ప మాటలు చెప్పిన ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని అన్నారు.ఇప్పటి కైనా యూరియా కొరతను నివారించాలని లేకుంటే రైతులే ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.

## సింగరేణి లో హెచ్ఎంఎస్ అనుబంధ కార్మిక సంఘం పేరు అఖిల భారత మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ గా మార్పు

### హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి, వెజ్ బోర్డు సభ్యులు రియాజ్ అహ్మద్



**మంచిర్యాల ,2,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** సింగరేణి లో హెచ్ఎంఎస్ అనుబంధ కార్మిక సంఘంగా కొనసాగుతున్న సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ పేరును మార్చారు. ఇకనుంచి అఖిల భారత మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ గా మర్చుతున్నట్లు హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి, వెజ్ బోర్డు సభ్యులు రియాజ్ అహ్మద్ ప్రకటించారు.శ్రీరాంపూర్ లో జరిగిన యూనియన్ మహా సభల్లో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు .ఇక యూనియన్ గౌరవ అధ్యక్షురాలిగా ఎమ్మెల్సీ కవిత రాక తో యూనియన్ మరింత బలోపేతం అవుతుందని అన్నారు . సింగరేణిలో యాజమాన్యానికి అనుకూలంగా ఎర్రజెండా ముసుగులో ఉన్న కార్మిక సంఘాలు కార్మికులను మోసం చేస్తున్నాయని, కార్మిక సమస్యలను పక్కదారి పట్టించడానికి ఏజమాన్యానికి అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికుల హక్కులను కాల రాస్తున్నారని విమర్శించారు. మారుపేరుల మార్చిడి, సొంత ఇంటి పథకము తదితర సమస్యలను పరిష్కరించడంలో కంపెనీతో పోరాడే దమ్ము లేక ప్రభుత్వంపై నెట్టేస్తున్నారని, డ్రా మాలు ఆడుతున్నారని అన్నారు. యాజమాన్యానికి మద్దతుగా మాట్లాడి కార్మికులను మోసే వలస విధానాన్ని తిప్పి కొట్టాలని కార్మికులను కోరారు. ప్రతి కార్మికుడికి సొంత ఇల్లు రావాలనేది హక్కు అని దానిని తీసుకురావడం తమ యూనియన్ గా కర్తవ్యం అని, తమ స్వార్థపు రాజకీయాలకు కార్మికులను బలిచేస్తే ఎట్టి పరిస్థితిలో సహించబోమని అన్నారు .

# ఖాన్ అకాడమీ షెడ్యూల్ ప్రకారం బోధన చేయాలి ఎంఈఓ వాసాల ప్రభాకర్



కాగజ్ నగర్ రూరల్: సెప్టెంబర్2 (ప్రజా జ్యోతి)

కాగజ్‌నగర్ పట్టణంలోని పెట్రోల్ పంపు ఏరియాలోని జడ్పి ఉన్నత పాఠశాలలో మంగళవారం గణిత, భౌతిక, జీవ శాస్త్ర ఉపాధ్యాయులకు ఖాన్ అకాడమీ ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులకు ఖాన్ అకాడమీ రూపొందించిన షెడ్యూల్‌ను ప్రతి పాఠశాలలో అనుసరించి బోధన చేయాలని సూచించారు. విద్యార్థులలో సాంకేతిక ఆధారిత అభ్యాసం పెంపొందించే దిశగా ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా మంచేర్ల రాజేశం వ్యవహరించగా, మండలంలోని వివిధ పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మరియు విషయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వినాయక మండపంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం.

మందమర్రి, సెప్టెంబర్ 2(ప్రజాజ్యోతి):

పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న శివాని స్కూల్ పక్కన శ్రీ వరసిద్ధి వినాయక మండపం వద్ద మంగళవారం భక్తులు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ తుంగపిండి



రాయలింగును ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. మండపం కమిటీ సభ్యులు బింగి రాజన్న, సొతుకు సుదర్శన్ మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా విఘ్నేశ్వరుని ప్రతిష్టించి భక్తి భవనంతో పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వినాయకుని ఆశీర్వాదంతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల సదానందం, బింగి వినయ్, బింగి శివకుమార్, బొల్లి శ్యాంబాబు, రాంబాబు, గోపి కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైన్ షాప్ టెండర్లకు ఆహ్వానం!అధికారులు సర్వం సిద్ధం!



మంచిర్యాల రూరల్ సెప్టెంబర్ 02(ప్రజాజ్యోతి)

మంచిర్యాల జిల్లా పరిధిలోని వైన్ షాప్ లైసెన్స్ గడువు ముగుస్తున్న వేళ నూతన వైన్ షాప్ టెండర్లకు ఎక్సైజ్ శాఖ టెండర్లు ఆహ్వానిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. జిల్లాలో గతంలో ఏర్పాటు చేసిన 73 వైన్ షాపులకు గాను 2242 దరఖాస్తులను వ్యాపారులు ప్రభుత్వ రుసుము 2 లక్షల రూపాయలు బ్యాంకు చలానా ద్వారా చెల్లించి లక్కీడ్రా లో పాల్గొన్నారు. 2 సంవత్సరాల క్రితం వైన్ షాప్ లో కొరకు దాఖలైన 2242 దరఖాస్తుల చలానా రుసుము 44కోట్ల 84 లక్షల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు అందాయి. కానీ ప్రభుత్వం ఈ సంవత్సరం ఒక్కో వైన్ షాప్ కు రెండు లక్షల రూపాయలుగా ఉన్న రుసుమును 3 లక్షల రూపాయలకు పెంచడం గమనార్హం. వైన్ షాప్ టెండర్లలో ఎక్సైజ్ శాఖ రిజర్వేషన్లు సైతం వర్తింపజేస్తుంది. ఎస్.సి-5 శాతం, బీసీ గౌడ్స్-15శాతం రిజర్వేషన్ వర్తింపజేస్తున్నట్లు అధికారులు తెలిపారు. దరఖాస్తుల రుసుము పెంచడం వలన గతంలో కంటే ఈసారి ప్రభుత్వానికి టెండర్ల ద్వారా భారీగానే ఆదాయం సమకూరే అవకాశం ఉంది. ప్రభుత్వ ఎక్సైజ్ శాఖ రుల్స్ అండ్ రెగ్యులేషన్స్ ప్రకారం లక్కీ డ్రా లో వైన్స్ లైసెన్స్ గెలుపొందిన వ్యాపారి వైన్ షాప్ ఏర్పరిచే ప్రాంతంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు 30 బెడ్ కెపాసిటీ కలిగి ఉన్నట్లయితే 30 మీటర్ల దూరంలో వైన్ షాప్ ను ఏర్పాటు చేసుకోవాలి. అంతేకాకుండా దేవాదాయ ధర్మదాయ శాఖ ఎండోమెంట్ పరిధిలోని దేవాలయాలకు 100 మీటర్ల దూరంలో వైన్ షాపులు ఏర్పాటు చేసుకోవాలని ఎక్సైజ్ శాఖ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ తెలుపుతున్నాయి. ప్రభుత్వం ఈ మధ్యకాలంలోనే లోకల్ బాడీస్ ఎలక్షన్ జరిపే ఆస్కారం ఉన్నందువల్ల వైన్ షాపు టెండర్ల లైసెన్స్ ప్రక్రియ కొన్ని నెలలు వాయిదా పడే ఆస్కారం ఉందని వ్యాపారులు చర్చించుకున్నట్లు సమాచారం. కొంతమంది బడా వ్యాపారులు సైతం వైన్స్ టెండర్లలో పాల్గొని వారి అదృష్టాన్ని పరీక్షించుకోవాలని తహతహలాడుతున్నారు.

# రైతుల పట్ల ప్రభుత్వ తీరును నిరసిస్తూ నల్ల కండువాలతో ర్యాలీ

**- ప్రజా సమస్యలపై పోరాడతామని బాల్క సుమన్ హామీ**

**- అప్పుడే మంచిగుండే కార్యక్రమం ద్వారా ప్రజల నుండి పిర్యాదుల స్వీకరణ**

చఅన్నదాతలు ఎరువుల కోసం రాష్ట్రమంతా ఆందోళనలు చేపట్టి అరిగోస పడే దుస్థితి నెలకొందని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం రోజున చెన్నూరు పట్టణ కేంద్రంలో ప్రభుత్వ తీరుపై ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించేందుకు గానూ ఏర్పాటు చేయనున్న అప్పుడే మంచిగుండే అనే కార్యక్రమానికి ఆయన చెన్నూరుకు వస్తుండగా కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలి వెళ్లి స్వాగతం పలికారు. పట్టణంలోని తెలంగాణా తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, ప్రతిపక్షంలో ఉంటూనే ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని బాల్క సుమన్ పేర్కొన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతన్నల ఆర్తనాదాలు ఎరువుల కోసం ఎగబడే దుస్థితి వచ్చిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెసిఆర్, కేటీఆర్ లను తిడుతూ కాలం వెల్లదీస్తున్నారే తప్ప పాలనపై చిత్తశుద్ధి లేదని, కాళేశ్వర ప్రాజెక్టుపై అసత్య ప్రచారాలు చేస్తూ, అతని గురువైన చంద్రబాబుకు గురుదక్షిణగా నేడు జలాలను ఆంధ్రకు ధారపోస్తున్నాడని ఆయన ఆరోపించారు. ఆనాడు నియోజకవర్గంలో ముంపుకు గురైన పంట పొలాలకు ఎకరాకు 20లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని నానా రాద్ధాంతం చేసిన గడ్డం వివేక్ నేడు ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రిగా ఉన్నాడని, ఆయన కోరిన విధంగానే నేడు ముంపుకు గురైన పంట పొలాలకు ఎకరాకు 20లక్షల రూపాయల నష్టపరిహారం అందించి రైతన్నలను ఆదుకోవాలని, ప్రభుత్వం నష్టపరిహారం అందించని పక్షంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి నష్టపరిహారం అందించాలని కోరారు. తన మీద కోపంతోనే గత ప్రభుత్వ హయాంలో చెన్నూరులో మొదలెట్టిన బస్ డిపో, 100పడకల ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, స్కిల్ డెవలప్మెంట్, చెన్నూరు రెవెన్యూ డివిజన్ వంటి అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారంతో నేను తెచ్చిన నిధులను మళ్లించి నేడు ఇతర అభివృద్ధి పనులకు వినియోగించుకుంటున్నారని, మంత్రిగా ఉన్నప్పటికీ గడ్డం వివేక్ వెంకటస్వామి చెన్నూరు నియోజకవర్గానికి ఒక్క రూపాయి నిధులు కూడా నియోజకవర్గానికి తీసుకువచ్చిన దాఖలాలు లేవని, నియోజకవర్గంలో ఆయన వ్యవహరిస్తున్న తీరుపై నియోజకవర్గ ప్రజలు రానున్న స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారని బాల్క సుమన్ హెచ్చరించారు. అనంతరం ప్రభుత్వం రైతుల పట్ల వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ నల్ల కండువాలు ధరించి కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి సమీపంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆవరణలో అప్పుడే మంచిగుండే కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుండి వచ్చే



ఫిర్యాదుల ఆధారంగా పోరాటం చేస్తామని, ఈనెల 10వ తేదీన వచ్చిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కు అందజేస్తామని బాల్క సుమన్ పేర్కొన్నారు.



# ఉద్యోగులకు క్రీడా పోటీలు

కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి

సెప్టెంబర్ 02 ప్రజా జ్యోతి



తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార ఆదేశాల మేరకు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో వివిధ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు క్రీడ పోటీలు సెప్టెంబర్ 4 న సెలక్షన్స్ నిర్వహించబడును సెప్టెంబర్ 6 నుండి హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలు కోసమే ఈ సెలక్షన్స్ నిర్వహించబడునని డి.వై.ఎస్.ఓ ఆర్ రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు ఆసక్తి ఉన్న వారు 4 వ తారీకు ఉదయం 9 గంటలకి ఆసిఫాబాద్ గిరిజన క్రీడా పాఠశాల లో హాజరు కాగలరు ఇతర వివరాలకు 8008090626 నెంబర్ ని సంప్రదించగలని కోరారు.

# మహిళలు ,చిన్న పిల్లల రక్షణే పొలిస్ శాఖ తొలి ప్రాధాన్యత

**జిల్లా వ్యాప్తంగా షీ టీం ద్వారా చిన్నపిల్లల మహిళ చట్టాలపై 83 హాట్స్పాట్లలో, 25 అవేర్నెస్ ప్రోగ్రాముల నిర్వహణ,11 పిర్యాదుల స్వీకరణ.**

**జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్**

సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి న్యూస్: (ఆసిఫాబాద్) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని మహిళలు, యువతులు ఎవరైనా హింసకు గురి అయి నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించ వచ్చని జిల్లా ఎస్పీ కాంతి లాల్ పాటిల్ ఈరోజు ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు చిన్నపిల్లల రక్షణ కోసం షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీం,భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని తెలి పారు.విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయ పడా ద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నింది తులపై చర్యలు తీసుకుం టామన్నారు.కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్,ఈవీ టీజింగ్, ఫోక్సో, షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పై షీ టీం , భరోసా టీం మరియు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అవగా హన కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామని తెలియజే శారు.మహిళలు పనిచేసే ప్రదేశాల్లో ఏదైనా హింసకు గురి అయినట్లయితే షీ టీం ని సంప్రదించాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఆగస్ట్ నెలలో షీటీం ద్వారా 83 హాట్స్పా ట్ ప్రదేశాలను గుర్తించి, 25 అవేర్నెస్ ప్రోగ్రామ్స్, ద్వారా విద్యార్థిని,విద్యా ర్థులకు అవగాహన కల్పించామని అదే విధం గా 08 మందిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు 11 పిర్యాదులలో 03 ఎఫ్.ఐ.ఆర్,08 కేసులలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరి గిందని తెలియజేశారు. చిన్న పిల్లలు,మహిళల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేప డుతుందన్నారు. మహిళ లు సామాజిక మాధ్యమా లైన ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగం లో చాలా జాగ్రత్తగా ఉండా లని,ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబం ధించి అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎవరైనా మహిళలు,పిల్లలు హరా స్మెంట్ గురి అయినట్లు గమనిస్తే, పోలీసులను నేరుగా సంప్రదించలేని వారు షీ టీం ని సంప్ర దించాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా రెండు షి టీమ్లు పనిచేస్తున్నాయని, ఆసిఫాబాద్ డివిజన్ షీ టీం నెంబర్: 8712670 564 కాగజ్నగర్ డివిజన్ షీ టీం నెంబర్: 8712670 565 లేదా డయల్ 100కు సమాచారం అందించాల ని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు.



# జతల కోసం జీఎం కార్యాలయం ఎదుట నిరసన..




మందమర్రి,సెప్టెంబర్ 02(ప్రజాజ్యోతి):

పట్టణంలో విధులు నిర్వహిస్తున్న సింగరేణి సులభ్ కాంప్లెక్స్ కాంట్రాక్ట్ కార్మికులు ఐ.ఎఫ్.టి.యు అధ్వర్యంలో మంగళవారం ఏరియా జిఎం కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు గడిచిన నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని అన్నారు. సింగరేణి యాజమాన్యం కార్మికులకు సరైన సమయంలో వేతనాలు ఇవ్వాలని సర్కులర్ జారీ చేసిన కార్మికులకు వేతనాలు ఇవ్వడం లేదని ప్రతినెల ఏడవ తేదీన వేతనాలు చెల్లించాల్సిన ఇంటర్నేషనల్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ నాలుగు నెలలు గడిచిన జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్, ఈ.ఎస్.ఐ, ఈ.పీ.ఎఫ్, సీ.ఎం.పిఎఫ్ అమలు చేస్తున్నారని సులభ్ కాంట్రాక్టు కార్మికులకు మాత్రం అమలు కావడం లేదని అన్నారు. తక్షణమే కాంట్రాక్టు కార్మికులకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిఎం కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.

# ఐటీడీఏ ద్వారా ఉచితంగా కూరగాయ విత్తనాల పంపిణీ

**ఐటీడీఏ ఉట్నూర్ ఉద్యాన అధికారి (హెచ్ ఓ) గుడిమళ్ల సందీప్ కుమార్**

సిర్పూర్ టౌన్: సెప్టెంబర్. 02, ప్రజా జ్యోతి న్యూస్: (ఉట్నూర్):- గిరిజన రైతులు కూరగా యల సాగు ద్వారా మంచి ఆదాయం పొందాలని, వారికి కావలసినటువంటి సాంకేతిక సలహాలు, సహాయ సహకారాలు అందిస్తామని ఐటిడిఎ ఉట్నూర్ ఉద్యాన అధికారి (హెచ్.ఓ) గుడిమళ్ల సందీప్ కుమార్ పేర్కొన్నా రు.మంగళవారం గాది గూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు శిక్షణా కార్యక్ర మంలో పాల్గొని వివిధ రకాల కూరగాయల సాగు గురించి అవగాహన కల్పిం చారు. అట్టి సందర్భంగా సందీప్ కుమార్ మాట్లాడు తూ! ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 500 మంది ఆదిమ గిరిజన రైతులకు (కొలమ రైతులకు) ఐటిడిఎ ద్వారా సీసీడీపీ నిధులతో కూరగాయల మినీ కిట్స్ (చిరు సంచి) ఇవ్వడం జరిగిందని చెప్పా రు. 10 రకాల కూరగాయ లు కలిగి నటువంటి ఈ కూరగాయల సంచి ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి శ్రీమతి ఖుష్బూ గుప్తా చొరవతో ఇస్తున్నా మని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సద్వినియోగం చేసుకునే రైతులకు మరిన్ని పథకా లను ఉద్యాన శాఖ ద్వారా వారికి అందజేసి వారి ఆర్థిక అభివృద్ధికి సహక రిస్తామని తెలియజేశారు. గాదిగూడ మండలం సీడ్వాయి గ్రామం లో ఐటీడీఏ సహకారం తో సాగు చేస్తున్న మామిడి తోట, కూరగాయల సాగు మరియు జంగుబాయి గూడా గ్రామం లో 15 మంది కలిసి సామూహికం గా సాగు చేస్తున్న కూరగా య పంటలను పరిశీలించి తగు సూచనలు చేశారు.దాదాపు 120 మంది రైతు లకు కూరగాయల విత్తనా లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీపీఫ్ ఎస్టిఓ సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ సత్యనారాయణ, ప్రోగ్రాం ఆఫీసర్స్ శారుఖ్, దిలీప్, కవిత, సిబ్బంది శ్రీరామ్, సురేష్, న్యాను, అరుణ, అనసూయ, సీమతి, జగ్గారావు, అబ్దుల్, 120 మంది కొలాం రైతులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

**2021 నాటి రాజ్‌భవన్ ముట్టడి కేసులో కీలక పరిణామం**

**వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇస్తూ హైకోర్టు ఆదేశాలు**

**కేసు కొట్టివేయాలంటూ హైకోర్టును ఆశ్రయించిన రేవంత్**

**కౌంటర్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు ఉన్నత న్యాయస్థానం సూచన**

**తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా**

హైదరాబాద్, ౦

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో పెద్ద ఊరట లభించింది. నాలుగేళ్ల క్రితం నమోదైన ఒక కేసులో వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాల్సిన అవసరం లేదని న్యాయస్థానం స్పష్టం చేసిం ది. ఈ మేరకు ఆయనకు మినహాయింపు ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.వివరాల్లోకి వెళితే, 2021లో ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమం చేపట్టాయి. ఈ ఘటనపై సైఫాబాద్ పోలీసులు రేవంత్ రెడ్డితో పాటు పలువురిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి ఈ కేసు నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ దశలో ఉంది. ప్రస్తుతం ముఖ్యమ ంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి, తనపై నమోదైన ఈ కేసును పూర్తిగా కొట్టివేయాలని కోరుతూ ఇటీవల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, కింది కోర్టులో విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావడం నుంచి ఆయనకు మిన హాయింపు ఇచ్చింది.ఈ వ్యవహారంపై కౌంటర్ అఫిడవిట్ దాఖ లు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగేశ్వరరావును హైకోర్టు ఆదేశి ంచింది. అనంతరం తదుపరి విచారణను వచ్చే నెల, అనగా అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది.

# కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే ప్రసక్తే లేదు

హైదరాబాద

ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయడంపై తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే ప్రసక్తే లేదని, ఆమె అవసరం తమ పార్టీకి ఏమాత్రం లేదని తేల్చి చెప్పారు. కవితను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయడం పూర్తిగా ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని, దానితో తమకు సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు.మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ కవిత చేసిన తాజా వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి సొమ్ము పంపకాల్లో తేడాలు రావడం వల్లే ఇప్పుడు కవిత ఆరోపణలు చేస్తున్నారని ఆయన వ్యాఖ్యా నించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి బాగోతాన్ని కవిత పూర్తిగా బహిర్గతం చేయాలని మహేశ్ గౌడ్ డిమాం డ్ చేశారు.తెలంగాణ రాజకీయాల్లో ఇవాళ అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై కఠిన చర్యలు తీసుకున్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న కారణంతో ఆమెను పార్టీ నుంచి తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీలోని కీలక నేతలు హరీశ్ రావు, సంతోష్ రావులపై కవిత బహిరంగంగా విరుచుకుపడిన నేపథ్యంలో బీఆర్ఎస్ అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకుంది. అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన వెంటనే, హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ కుమార్, మాజీ రాజ్యసభ సభ్యుడు మేఘా కృష్ణారెడ్డిపై కవిత తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ప్రతిష్ఠకు వీరే మచ్చ తెచ్చారని ఆమె ఆరోపించారు. కేసీఆర్ చుట్టూ ఉన్న కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పెద్ద కాంట్రాక్టర్లతో కుమ్మక్కయ్యారని, వారి వల్లే ఇప్పుడు కేసీఆర్ సీబీఐ విచారణను ఎదుర్కోవాల్సి వస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# నేటి నుండి గణేష్ నిమజ్జనోత్స వం ప్రాంతాల్లో మద్యం షాపుల మూసివేత

## ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ విజయేందర్

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 2, (ప్రజా జ్యోతి)**

గణేష్ విగ్రహాల నిమజ్జనోత్స వం సందర్భంగా నిమజ్జనోత్స వం జరిగే ప్రాంతాలలో నేటి నుండి మద్యం షాపులను మూసివేస్తున్నట్లు సబ్కారి స ర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ విజేందర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదే శానుసారం ఆదిలాబాద్ అ బ్కారీ సర్కిల్ పరిధిలో గణేష్ నిమజ్జ నమును పురస్కరించు కొని 3 న సాయంత్రం 6 గం టల నుండి 5 వతేదీ ఉదయం 10 గంటల వరకు తాంసీ , భీం పూర్, జైనథ్, మావల, ఆది లాబాద్ పట్టణంలోని పరిధి లోని వైన్స్ షాపులు,బార్ షా పులు, తెల్లకల్లు దుకాణాలు మూసి ఉంచాలని తెలిపారు. ఈ నెల 5 న సాయంత్రం 6 గం టల నుండి 7 వ తేదీ ఉదయం 10 గంటల వరకు బేల, తల మడుగు, జైనథ్, మావల, ఆది లాబాద్ పట్టణంలోని వైన్స్ షా పులు, బార్ షాపులు,తెల్లకల్లు దుకాణాలు మూసి ఉంచాలని అన్నారు.

# ముంపు గ్రామాలను పరిశీలించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**లక్ష్మణచాంద, సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి)**

మండల కేంద్రంలో మంగళవారం రోజున ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ముంపుకు గురైన గ్రామాలను పరిశీలించారు. తిర్పల్లి వాగు బ్రిడ్జ్ దెబ్బతిన్న కారణంగా వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. చామన్ పెల్లి, చింతల చాంద, ముని పెల్లి,పారుపల్లి, ధర్మారం, పీచర గ్రామాలలో రైతులు వేసిన పంటలను పరిశీలించారు. 1700 ఎకరాలలో పొలం, మొక్క జొన్న పంట, పసుపు, సోయా, పత్తి, ఆయిల్ ఫామ్, కూరగాయల పంటలు ముంపునకు గురైనట్లుగా మండల వ్యవసాయ అధికారి వసంతరావు ఎమ్మెల్యేకు తెలిపారు. అధికారులు సర్వేను పకడ్బందీగా నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక పంపి రైతులకు



పంట నష్ట పరిహారం వచ్చే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల రామనాథ్, అయిండ్ల భూపాల్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు గాండ్ల చిన్నయ్య, నాయకులు అద్వాల రమేష్, మాజీ సర్పంచ్లు సురకంటి ముత్యంరెడ్డి, శ్రీధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజారెడ్డి, మాజీ ఎంపీటీసీలు పడిగెల సురేష్, తిప్పని రాజేశ్వర్, చంద్రమోహన్ రెడ్డి, లక్ష్మణ్, చిన్న రాజారెడ్డి, ఏఈవోలు పవిత్ర,సుష్మిత రైతులు పాల్గొన్నారు.

# నార్నూర్ నీతి ఆయోగ్ అస్ప రేశనల్ మండలం పై కలెక్టర్ సమీక్ష







**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 2, (ప్రజా జ్యోతి)**

మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా నార్నూర్ ఆశావహ మండల కార్యక్రమం పై కలెక్టరే ట్ సమావేశ మందిరంలో సం బధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నా ర్నూర్ బ్లాక్ డెల్టా ర్యాంకింగ్ జూలై %డ% ఆగస్టు నెలల కీ పెర్ఫా ర్మెన్స్ ఇండికేటర్ (కెపిఐల్) డే టా అన్ని శాఖల నడుస్తున్న , మంజూరైన పనులు, పంచా యతీ రాజ్ ఇంజనీరింగ్ మం జూరైన పనులు (ఈజిఎస్) పాఠశాల, ఎఎపిసి పనులు ర హదారి పనులు %-%పంచాయతీ రాజ్, ఆర్%డ%బీ, గిరిజన సంక్షేమ విభాగం కాంట్రాక్టర్లతో వరద న ష్టపరిహార పనులు %-% పంచా యతీ రాజ్, ఆర్%డ%బీ, గిరిజన సంక్షేమ విభాగం రూ.1 కోటి మంజూరు పనుల పురోగతి, వినియోగ ధృవపత్రాల (యుసి ఎస్) సమర్పణ, కలెక్టర్ మం జూరైన పనులను గడువు లో గా పూర్తి చేయాలని, వరద పు నరుద్ధరణ పనులను వేగ వం తం చేయాలని, అభివృద్ధి ప నులపై కఠినమైన పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశాని కి నర్నూర్ కార్యక్రమ అధికారి, ఆరోగ్య, పోషణ, విద్య, వ్యవ సాయం, మౌలిక సదుపాయా లు, సామాజిక అభివృద్ధి, పశు సంవర్ధక, సాగునీరు, పంచా యతీ రాజ్, ఆర్%డ%బీ, గిరిజన సంక్షేమ శాఖ, టీ-ఫైబర్ విభా గాలు, నార్నూర్ ఎంపిడిఓ హా జరయ్యారు. ఈ సందర్భంగా శాఖల మధ్య సమన్వయంతో నే ఆశావహ మండల లక్ష్యాల ను సాధించగలమని స్పష్టం చేశారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ నిమర్జనం జరగాలి





## వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 2, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లాలో శాంతి యుత వాతావరణం లో ప్ర శాంతంగా గణేష్ నిమజ్జనోత్స వం జరగాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు స్పష్టం చేశారు. లు మంగళవారం జిల్లా కేంద్రం లోని ఖానాపూర్ (ప్రారంభస్థా నం), వినాయక్ చౌక్ , అంబే ద్కర్ చౌక్, ఠాకూర్ హోటల్, చందా, పెన్ గంగా నది పరిశీ లించారు. పబ్లిక్ సేఫ్టీ, ట్రాఫిక్ నియంత్రణ, నిమజ్జన ఘాట్ల వద్ద శు భ్రత, వాహనాల రాక పోకలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత వాతావరణంలో ఆ నందోత్సాహాల నడుమ గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవా లని ప్రజలకు పిలుపు నిచ్చా రు. అధికారులతో కలిసి వినా యక శోభాయాత్ర కొనసాగే మార్గాలను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని ఖానాపూర్ నుండిశోభాయాత్ర ప్రారంభం కానుండగా, భారీ విగ్రహాలను నిమజ్జనం చేసే బ్రిడ్జి వరకు గ ల మార్గాన్ని కలెక్టర్,ఎస్పీ నిశి తంగా పరిశీలించారు. అక్కడ క్కడా చెడిపోయి ఉన్న రోడ్లు ను యుద్ధ ప్రాతిపదికన మర మ్మతులు చేయించాలని, పం చాయతీరాజ్, ఆర్ అండ్ బీ అధికారులను కలెక్టర్ ఆదేశిం చారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రోడ్ల కు ఇరువైపులా అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాల ని, తక్కువ ఎత్తులో ఉన్న వి ద్యుత్ తీగలను పైకి భిగించాల ని సూచించారు. ఈ నేపథ్యం లో ఏకధాటిగా భారీ వర్షాలు కురుస్తున్నాయని, పెన్ గంగ బ్రిడ్జ వద్ద నది ప్రవాహాన్ని దృ ష్టిలో ఉంచుకొని విగ్రహాల ని మజ్జనం కోసం సరిపడా క్రేన్లను అందుబాటులో ఉంచాలని, త గిన లైటింగ్ వ్యవస్థను ఏర్పా టు చేసుకోవాలని, గజ ఈత గాళ్ల ను సిద్ధంగా ఉంచాలని, జనరేటర్, అంబులెన్స్, మెడి కల్ క్యాంపు లను ఏర్పాటు చే యాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. నిమజ్జనో త్సవంలో ఏ చిన్న అప్రతుశి జ రగకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. వినాయక ని మజ్జన శోభాయాత్రకు అవసర మైన అన్ని సదుపాయాలు అం దుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా వెల్లడించారు. ఎలాంటి అ వాంఛనీయ ఘటనలకు ఆ స్కారం లేకుండా ప్రశాంత వా తావరణంలో ఆనందోత్సాహాల నడుమ శోభాయాత్ర నిర్వహిం చుకోవాలని సూచించారు. ప్ర ధానంగా విద్యుత్ షార్ట్ సర్క్యూ ట్ కారణంగా, నీటిలో మునిగి గల్లంతు కావడం, రోడ్డు ప్రమా దాలకు గురి కావడం వంటి ఘ టనలు ఎక్కువగా జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అన్ని జా గ్రత్తలు తీసుకుంటూ అప్రమ త్తంగా వ్యవహరించాలని సూ చించారు. పోలీస్, ఫైర్, ఆర్ అండ్ బీ, ట్రాన్స్కో, పంచాయ తీరాజ్, ఫిషరీస్, రెవెన్యూ తది తర శాఖలన్నీ సమన్వయంతో పని చేస్తున్నాయని తెలిపారు. పోలీసు శాఖ సిబ్బంది తో సమన్వయం చేసుకుని, వారి సూచనలు పాటిస్తూ, నిర్దేశించి న మార్గం మీదుగా శోభాయా త్ర జరపాలని, గణేష్ మండపా ల నిర్వాహకులను కలెక్టర్ కోరారు.

